# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17వ వసంతంలోకి

## అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 27 మే 2024 | పేజీలు 8


## పెన్నహోబిలం క్షేత్రానికి.. బ్రహ్మోత్సవ శోభ



కమనీయం స్వామివారి కళ్యాణం

మంగళవారం స్వామివారి మహారథోత్సవం

భక్తులు మెచ్చేలా సదుపాయాలు

04

## ఎంత దోచుకున్నా.. మేము కదలం

- ప్రభుత్వం ఇచ్చిన భూమిలో అక్రమంగా ప్లాట్లు వేసినా... మేము కదలం
- ఆ ప్లాట్లను ఏమీ తెలియని ప్రజలకు లక్షల్లో విక్రయించినా... మేము కదలం
- ప్రభుత్వం ఇచ్చిన భూమిలో అక్రమంగా ఎర్రమట్టిని రాళ్ళను తరలిస్తున్నా... మేము కదలం..
- ఎవరు ఎంత దోచుకున్నది తెలిసినా కదలని రెవెన్యూ అధికారులు, సిబ్బంది
- అడిగే వారు లేకపోవడంతో ఇష్టానుసారంగా అక్రమార్కుల దోపిడీ.



ప్లాట్ల అమ్మకానికి సంబంధించిన డాక్యుమెంట్

ఎవరు ఎంత దోచుకున్నా, సాగు చేసుకోమని ప్రభుత్వం ఇచ్చిన భూమిలో అక్రమంగా ప్లాట్లు వేసి వాటిని లక్షల్లో విక్రయిస్తున్నా, ఆ భూమిలో అక్రమంగా రాళ్లను ఎర్రమట్టిని తరలించి లక్షల కూడబెడుతున్నా, ఆ ప్లాట్లను ఏమి తెలియని అమాయకులకు కట్టబెడుతున్న ఈ తతంగం అంతా తెలిసిన మేము కదలం అంటూ నిమ్మకు నీరెత్తినట్లు రెవెన్యూ అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారు.

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్



ఆ స్థలంలో చదును చేసిన గుట్ట

మిగతా 4లో

## ఫీజులు జాస్తి.. వసతులు నాస్తి..

ఇరుకు గదుల్లో పడకపై పడకలు..

ప్రత్యక్ష నరక కూపాలు చైనా విద్యాసంస్థల వసతి గృహాలు




కానరాని పరిశుభ్రత.. గాలి వెలుతురు సరిగ్గా లేని చీకటి గదులు

పౌష్టికాహారం.. వేడి నీళ్లు మూన్నాళ్ళ ముచ్చటే...

అయినా రూ.వేలు, లక్షల్లో ఫీజులు వసూల్...

వసతుల కల్పనలో విద్యాసంస్థల వైఫల్యం...

కనీస తనిఖీలు నిర్వహించని విద్యాశాఖ అధికారులు...

ఆహార నాణ్యతను పరిశీలించని ఫుడ్ కమిషన్..

నాణ్యమైన విద్యను అందించడమే కాదు.. ఇంటికి మించిన వసతులు కల్పిస్తామని నమ్మబలికి విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేసి రోజులు గడిచే కొద్ది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు శ్రీ చైతన్య, నారాయణ, ఏ జి ఎస్, వివేకానంద, గాయత్రి తదితర విద్యాసంస్థలు వసతి గృహాల రూపంలో నరకాన్ని చూపిస్తున్నాయని విద్యార్థి సంఘాల నేతలు వాపోతున్నారు. మరి ముఖ్యంగా ఫీజులు జాస్తి.. వసతులు నాస్తి అన్న సూక్తికి అద్దం పడుతున్నాయి చైనా విద్యాసంస్థల వసతి గృహాలు.

n అనంతపురం విద్య మేజర్ న్యూస్ -

03 పేజీలో



మాట్లాడుతున్న రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపు నాటి రమేష్ రాయల్

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు...

### రాయలసీమ బలికి సంఘం ఆధ్వర్యంలో 110 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు పేర్కొన్నారు. రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శంకరయ్య అధ్యక్షతన ఆదివారం స్థానిక శ్రీనివాస్ నగర్ బాలాజీ కళ్యాణ మండపంలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. 550 పైగా మార్కులు సాధించిన 110 విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు, జ్ఞాపిక, ప్రశంస పత్రం ఇచ్చి సత్కరించారు. బలిజ విద్యార్థిని విద్యార్థులు విద్యలో బాగా రాణించాలన్న సంకల్పంతో రాయలసీమ బలిజ మహా సంఘం ప్రోత్సాహకంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఒక సామాజిక వర్గానికి కాకుండా సామాజిక దృక్పథంతో రాయలసీమ బలిజ మహా సంఘం

04

## రోగి ప్రాణాలు కాపాడడంలో ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుల పాత్ర కీలకం



మెడికల్ కళాశాలలో ఘనంగా ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం

మిగతా 05 »


JGi JAIN ENGLISH MEDIUM SCHOOL

Affiliated to CBSE -NEW DELHI No. 130733




NURSERY TO GRADE 10

ENROLL NOW

www.jemskadiri.com

+91 96766 16164

Address - Jain English Medium School,13/1-j-9 Beri Palli,ward No 16, Madanpalle Road, Kadiri,Sri Satya Sai District-515591



## శ్రీ గాళెమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణం కోసం రూ.10వేలు విరాళం

### వైసిపి కన్వీనర్ ఎం వన్నూరుస్వామి

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గాళేమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణం కొరకు డి హిరేహల్ మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నురస్వామి తన వంతుగా రూ. 10,000లు గ్రామ పెద్దలకు విరాళంగా అందజేశారు. మండల పరిధిలోని విగ్రహాలకు, దేవాలయాల కొరకు నిత్యం ప్రజా సేవలో భాగస్వామ్య అవుతూ ప్రజల నుండి మన్నపాలు అందుకుంటున్న మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నురస్వామి ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అమ్మవారి కృపకటాక్షాలు ఆశీర్వాదంతో మీరు మీ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి. నాగరాజు, రామాంజిని, బి.గోవింద, నంజుండి, రవి గౌడ, ఉమేష్, రఘు, గౌసిద్ధ, బి.దుర్గన్న, కె. నాగరాజు,సిద్ధ తదితరులు పాల్గొన్నారు.

## మురడి గ్రామంలో పోలీసుల కార్డెన్ సర్చ్



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ గౌతమి శాలి మరియు కళ్యాణదుర్గం డి.ఎస్.పి బి శ్రీనివాసులు ఆదేశాల మేరకు రాయదుర్గం టౌన్, కనేకల్, బొమ్మనహల్ ఎస్సైలు మరియు రాయదుర్గం రూరల్ సర్కిల్ సిబ్బంది తో పాటు డి. హీరేహల్ మండలంలోని సమస్యాత్మక గ్రామం అయిన మురడి గ్రామంలో కార్డాన్ సర్చ్‌లో భాగంగా ఆ గ్రామంలోని రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు చేసి, సరైన రికార్డ్స్ లేని 3 బైకులను సీజ్ చేయడమైనది. సదరు గ్రామంలో ప్రధాన రహదారులు, కాలనీలలో కవాతు చేయడమైనది. అదేవిధంగా అక్కడి ప్రజలతో మీటింగ్ పెట్టి, ఎటువంటి గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని, టపాసులు, విజయోత్సవ ఊరేగింపులు చేయరాదని మరియు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసుశాఖతో సహకరించాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కోరారు.

## విత్తన వేరుశనగకోసం 3,400మంది పేర్లు నమోదు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో ఖరీఫ్ సాగుచేయడానికి అవసరమైన విత్తన వేరుశనగ కాయల కోసం మండల వ్యాప్తంగా శనివారం నాటికి 3,400మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు మండల ఏవో మునికృష్ణ తెలిపారు. ఇందుకోసం 1,000బస్తాల కాయలు అవసరమన్నారు. ఇప్పటికే మండలంలోని గోరంట్ల-4, మందలపల్లి, కమ్మవారిపల్లి, పాలసముద్రం, కొండాపురం, గౌనివారిపల్లి సచివాలయాలకు కాయలు చేరినట్లు పేర్కొన్నారు.



## రక్షణ కల్పించండి

### - దేరంగుల ఉదయ్ కిరణ్ జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ కు నాకు ప్రాణహాని ఉందని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్ కిరణ్ ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకోవాలని డిజిపికి ఎన్నికల కమిషన్ ఆదేశించిన, ఇప్పుడు దాకా ఎలాంటి చర్యలు తీసుకోలేదు, నాకు రక్షణ కల్పించలేదు, నా చావుకి డిజిపి కారణం అంటూ డిజిపికి లేఖ రాశానని ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ నాకు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో ప్రాణహాని ఉందని, ఈ నెల 17వ తారీఖున ఎలక్షన్ కమిషన్‌కి, తమరికి(డిజిపి), వివిధ సంబంధించిన అధికారులకు, ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసి ఉన్నాను, ఎలక్షన్ కమిషన్ వారు ఈ నెల 23 వ తారీఖున నాకు లేక పంపించారు, నా ఫిర్యాదు పై తక్షణం చర్యలు తీసుకోవాలని తమరికి



ఆదేశించారు. కానీ ఇప్పుడు దాకా రక్షణ ఇవ్వలేదు స్థానిక సంబంధించిన పోలీసు అధికారులు నన్ను విచారణ చేస్తే, వారు అడిగిన వివరాలు తెలియజేశాను, కానీ సెక్యూరిటీ సంబంధించి ఎలాంటి సమాచారం నాకు ఇవ్వలేదు, నేను ప్రాణభయముతో గుంతకల్లు నుంచి హైదరాబాద్ కి వచ్చాను, గుంతకల్లుకు వెళ్లాలంటే ఎక్కడ చంపేస్తారని భయంగా ఉంది. కావున తక్షణం నాకు సెక్యూరిటీ ఏర్పాటు చేయవలసిం దిగా తమరికి తెలియజేస్తున్నానని, మీరు జాప్యం చేస్తే, నా ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని, నా ప్రాణం పోయాక మీరు ఇచ్చిన ఫలితం లేదని, కాబట్టి ఆలస్యం చేయకుండా నాకు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, చేయలేని పక్షంలో నా చావుకి డీజీపీ హోదాలో తమరే కారణమవుతారని ఉదయ్ కిరణ్ తెలియజేస్తున్నానన్నారు.



## లైన్స్ క్లబ్ వారిచే పేద విద్యార్థికి ఘన సత్కారం...

### రూ.10వేలు ఆర్థిక సాయం అందజేత

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని బ్రహ్మస ముద్రం గ్రామానికి చెందిన తనుజ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 927 మార్కుల సాధించింది. ఈ విద్యార్థినికి లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ మెంబర్ శరభన్న గౌడ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ఇలాంటి విద్యార్థులకు కాస్త కోస్తా లైన్స్ క్లబ్ తరపున ప్రోత్సాహం అందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు వలన విద్యార్థులకు మనోభావం ఆత్మవిశ్వాసం ఇంకా సాధించాలనే పట్టుదల పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి గోపాల్, చాంద్ భాష, మృత్యుంజయ, బిటి రమేష్, అశోక్, మిల్లు చంద్రశేఖర్ గుప్తా, శరబన్న గౌడ, కవిటుమాబు, మహేష్ గౌడ, చంద్రశేఖర్ రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బోధన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరాలు 11వ రోజు గ్రంథాలయాధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం 11వ రోజు శిక్షణలో భాగంగా శిక్షకులు ఈశ్వర్ విద్యార్థులకు గణితము బోధించారు. సుప్రసిద్ధ చిత్రకారుడు కె శ్రీధర్ చేత చిత్రలేఖనంలో మెలకువలను నేర్పించడమైనది. మరో శిక్షకులు సిరాజుద్దీన్ ద్వారా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ గురించి బోధించడం జరిగింది. పిల్లల ఉత్సాహం కోసం క్యారం బోర్డు, చెస్ ఆడించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత, సి రాము రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

## వెంకటరమణ పల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్వి మాధవ్ రెడ్డి ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా, ఎస్‌డిపిఓ పెనుకొండ పర్యవేక్షణలో భాగంగా గోరంట్ల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం సుబ్బరాయుడు సిబ్బందితో పాటు గోరంట్ల మండలంలోని వెంకటరమణ పల్లి గ్రామం నందు తెల్లవారుజామున 5గంటలకు కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించడం జరిగింది. సదరు గ్రామంలో 12 ఆర్‌సి లేని మోటర్సైకిళ్లను సీజ్ చేసి మరియు అనుమానస్పద వారి ఇంట్లో మరియు ట్రబుల్స్ మంగర్స్ వారి ఇంట్లో ఏమైనా మరణాయుధాలు ఉన్నాయోమోనని తనిఖీ చేసి మరియు లూస్ పెట్రోల్ గాని డిస్సల్ గాని అమ్ముకోకూడదు అని చెప్పి మరియు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని మరియు గ్రామస్తులకు కౌంటింగ్ జరుగు సమయంలో గొడవలు చేసుకొంటే మీ మీద చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని సుబ్బరాయుడు తెలిపారు.

## ఏఐఐఎంఎస్‌లో 19వ ర్యాంకు సాధించిన ధర్మవరం విద్యార్థిని : అంబటి నైమిశ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో 19వ ర్యాంకును శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరానికి చెందిన అంబటి నైమిశా కైవసం చేసుకున్నారు. నాన్న అంబటి నాగరాజు వ్యాపారం, తల్లి అంబటి అర్చన గృహిణిగా ఉంటున్నారు. వీరికి పెద్దమ్మాయి నైమిశా చిన్నతనం నుంచే విద్యపై ఆసక్తి ఉండేదని, ఏఐఐఎం ఎస్ లో 19వ ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు పుల్లారెడ్డి డెంటల్ కళాశాలలో బీడీఎస్ పూర్తి చేసిందని, అక్కడ కూడా చదువులో తన ప్రతిభను ఘనపరచడం జరిగిందని తెలిపారు.

అంబటి నైమిశా 19 ర్యాంకు సాధించడంతో ధర్మవరం ఆర్యవైశ్యులు, వైద్య బృందం, తోటి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అంబటి నైమిశా మాట్లాడుతూ తనకు చిన్నతనం నుండి చదువు పట్ల ఎంతో ఆసక్తి ఉందని, కర్నూల్ పుల్లారెడ్డి డెంటల్ కళాశాలలో బీడీఎస్ పూర్తి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. చదువు మీద ధ్యాసతోనే తాను ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు పరీక్ష రాయడం జరిగిందని, 19వ ర్యాంకు రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. భవిష్యత్తులో తాను పేదలకు అన్ని రకాల సేవలు కూడా అందిస్తానని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు కూతురు అంబటి నైమిశాకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అనంతపురం, మేజర్ న్యూస్ : పామిడి, పట్టణంలోని టీసీ ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని, విద్యార్థుల పూర్వ కలయిక కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా సరస్వతీ విగ్రహంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువు లను ఘనం గా సత్కరించారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. దాదాపు ఇరవై ఏళ్ళ తర్వాత కలయిక జరగడంతో పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ సందడిగా గడిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేప ట్టారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నాగరాజు, రామాంజనేయులు, జయరాజ్, ఓంకార్, సాయికృష్ణ, రామ్మో హన్, అరుణ, చంద్ర కళ, పీడీ నాగరాజు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంది

- క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి)



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు, (చిట్టి), అధ్యక్షులు బంధనాథం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో 99 వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టి, వందనాథం రమణ,సిరివెళ్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరము తాము 2010లో ప్రారంభించడం జరిగిందని. అప్పటినుంచి ఇప్పటివరకు 99 వైద్య శిబిరములు నిర్వహించడం మాకెంతో గర్వంగా ఉందని తెలిపారు. జూన్ నెలలో మూడవ వైద్య చికిత్స శిబిరమును అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు, రోగులకు మరింత వైద్యాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులురెడ్డిపల్లి సుబ్బమ్మ, కీర్తిశేషులు రెడ్డిపల్లి రామప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు ఆర్ రాజేశ్వరి ఆర్ రామచంద్ర సాయి మనోజులు వ్యవహరించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నిష్ణాతులైన వైద్యులైన డాక్టర్ వివేకుల్లయప్ప-దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు-చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి స్వరూప్-జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం- సర్జన్ హైదరాబాద్, డాక్టర్ వినయ్ కుమార్ వారు రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సూత్రాలు కూడా తెలియజేశారు. ఈ శిబిరంలో 226 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి బండి నాగరాజు, సభ్యులు విజయ్, బండి ఆంజనేయులు, ఆదినారాయణ, దాసరి దేవా, బండిమనీ, బండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప గ్రామంలో సిఆర్పిఎఫ్, పోలీసులచే కవాతు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, బెలుగుప్ప టౌన్లో తగ్గుపర్తి గ్రామంలో సిఆర్పిఎఫ్ బలగాలు, పోలీసులచే ఆదివారం మార్చ్ పాస్ట్ (కవాతు) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, బెలు గుప్ప ఎస్ఐ శివ, అధ్వర్యంలో ప్రధాన రహదారులలో ముఖ్యమైన కాలనీలో కవాతు నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ కౌంటింగ్ రోజున అల్లర్లు గొడవలు జరగకుండా కవాతు నిర్వహించామని ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, గొడవలు అల్లర్లకు కెళ్ళి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ దళాలు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థుల

# అపూర్వ కలయిక

### గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు విద్యను నేర్పిన గురువులకు 2002-2003కి చెందిన పూర్వపు విద్యార్థులు ఆదివారం గురువులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వపు విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు. ఒకరిని ఒకరు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్ననాటి అల్లరి చేష్టలను గుర్తు చేసుకొని నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వపు విద్యార్థులు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుని ఆనందపడ్డారు. స్కూలు ప్రాంగణమంతా పూర్వపు విద్యార్థులు కుటుంబ సభ్యులతో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం విద్యార్థులకు విద్య నేర్పిన గురువులకు (విశ్రాంతి ఉపాధ్యాయుడు వెంకటేశులు, రామకోటేశ్వరరావు, దస్తగిరి, వెంకటరమణ, వెంకటరమణయ్య, వీరన్న) పూలమాలలు వేసి శాలువా కప్పి మెమెంటును అందజేసి ఘనంగా సన్మానించారు. అంతేకాక ఉరవకొండ ఎంఈఓ ఈశ్వరప్ప, బెలుగుప్ప ఎంఈఓ మల్లారెడ్డి, తలుపుల ప్రధానోపాధ్యాయులు శంకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్‌కు ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పూలమాలవేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

### ఫీజులు జాస్తి..

# వసతులు నాస్తి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇక్కడ ఇరుకు గదుల్లో పడకపై పడకలు వేయడం వల్ల విద్యార్థులకు సరైన గాలి వెళ్తారు లేకుండా పోయింది. విద్యా సంవత్సరం ప్రారంభంలో పౌష్టికాహారం, వేడి నీళ్లు అందిస్తున్నారు తప్ప ఆ తర్వాత మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోతుందని పూర్వ విద్యార్థులు చెబుతున్నారు. వేలకు వేలు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసే శ్రీ చైతన్య, నారాయణ, ఎస్సార్, ఏ జి ఎస్ తదితర విద్యాసంస్థల వసతి గృహాలలో వసతుల కల్పనలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యంతో వైఫల్యం చెందుతున్నాయి. వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల విద్యార్థి సంఘాలు ఎన్నిసార్లు ఆధారాలతో ఆందోళనలు చేసినా.. పలు పత్రికల్లో కథనాలు ప్రచురించినా... నవ్విపోదురు గాక మాకేంటన్న చందంగా విద్యాశాఖ అధికారులు కనీస తనిఖీలు కూడా చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక ఆహార నాణ్యత విషయంలో ఫుడ్ కమిషన్ తోపాటు ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు కూడా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### చైనా వసతి గృహాల్లో సౌకర్యాలు దుర్భరం..



చైనా వసతి గృహాల్లో వసతులు దుర్భరంగా ఉన్నాయి. విద్యార్థుల నుండి వేలు లక్షల్లో ఫీజులు వసూలు చేసి పౌష్టికాహారం హాట్ వాటర్ వంటి సదుపాయాలు కల్పించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇరుకు గదుల్లోనే పడకలపై పడకలు వేస్తూ దాదాపు 100 మంది ని ఇరుకు గదుల్లోనే కుక్కుతున్నారు. కనీస వసతులు కల్పించకుండా విద్యార్థులకు నరకం చూపుతున్న విద్యాసంస్థల వసతి గృహాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

బీసీ సురేష్, విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### అనారోగ్యానికి నిలయాలుగా కార్పొరేట్ వసతి గృహాలు.. ఫుడ్ కమిషన్ చైర్మన్ స్పందించాలి..



జిల్లాలో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య నారాయణ, ఎస్సార్, ఏ జి ఎస్, వివేకానంద, గాయత్రి తదితర విద్యాసంస్థల వసతి గృహాలు అనారోగ్యానికి నిలయాలుగా మారుతున్నాయి. రోజులు గడిచే కొద్ది ఆయా వసతి గృహాల్లో విద్యార్థులకు మినరల్ వాటర్ కూడా సరిగ్గా అందుబాటులో ఉంచడం లేదు. ఆహార నాణ్యత ప్రశ్నార్థకంగా ఉంది. దోమల బెడద, అపరిశుభ్రత రాజ్యమేలుతాయి. విద్యాశాఖ అధికారులు మాత్రమే కాదు ఫుడ్ కమిషన్ చైర్మన్ కూడా దీనిపై స్పందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు.

పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా కర్తవ్యం

- లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా కర్తవ్యం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుడూరు మోహన్ దాస్ కార్యదర్శి జి. రాజగోపాల్, కోశాధికారి వేణుగోపాలాచార్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో "లయన్స్ ఉచిత కంటి చికిత్స శిబిరమును" నిర్వహించారు. తదుపరి డాక్టర్. నాగేంద్ర రోగులకు కంటి వైద్య చికిత్సలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వన్టౌన్ సిఐ. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే లయన్స్ క్లబ్ విశేష సేవలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అంతేకాకుండా మన ధర్మవరంలో ఇప్పటికే 40వేలకు పైగా ఈ లయన్స్ క్లబ్ స్థాపించినప్పటి నుండి పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడం సంతోషించే తగ్గ విషయం అని తెలిపారు. కంటి వైద్య చికిత్సలతో పాటు ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత కంటి అద్దాలను కూడా ఇవ్వడం మరువరాని సేవ అని తెలిపారు. ఇప్పటికే లయన్స్ క్లబ్ వివిధ రకాల సేవలు చేస్తూ కంటిపట్ల ఇటువంటి శిబిరం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి అధ్యక్ష కార్యదర్శులు మోహన్ దాస్ రాజగోపాల్ మాట్లాడుతూ ఈ శిబిరానికి 95 మంది కంటి రోగులు రాగా, వారందరికీ కంటి వైద్య చికిత్సలు అందించగా 40మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. తదుపరి లయన్స్ క్లబ్ లో మధు చాలా సంవత్సరాలుగా సేవలు కొనసాగిస్తున్నారు. వీరి కుమారుడు నవదీపు ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 549/1000 మార్కులు సాధించడం పట్ల లైన్స్ క్లబ్ వారు అభినందించి నగదు పారితోషకమును అందజేశారు. తదుపరి కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వారు వివరించారు.

ఈ శిబిరానికి క్యాంపు దాతగా కీర్తిశేషులు గోసే రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు కృష్ణ అండ్ సన్స్ వ్యవహరించడం పట్ల లైన్స్ క్లబ్ వారు అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ నెంబర్ పల్లెమ్ వేణుగోపాల్, చెన్నం శెట్టి జగదీష్, ముక్తాపురం కృష్ణ, టీచర్ రమేష్, పిడి. నాగేంద్ర, లయన్స్ క్లబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ పురస్కారాలు విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయి..

**జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రతిభ పురస్కారాలు ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీనివాస్ నగర్ బాలాజీ కళ్యాణ మండపంలో రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బలిజ మహా సంఘం కార్యవర్గ సభ్యులు, బలిజ ప్రముఖులతో పాటు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జయరాం రెడ్డి ప్రతిభ పురస్కారాలు అందించి మాట్లాడారు. రాయలసీమ బలిజ మహా సంఘం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు...



ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్న రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం గమనార్హం. అనంతరం కార్యక్రమానికి హాజరైన దాదాపు 500 మందికి పైగా భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో బలిజ కులస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు బళ్లారి వెంకటరాముడు, పాములాయ్ వెంకటేష్, ఉన్నం విజయభాస్కర్, కోనేటి సాయి ప్రసాద్, ఆదన్న, పగడాల మల్లికార్జున, జీవి రమణ, లక్ష్మీపతి, జయరాం రెడ్డి, పత్తి చంద్రశేఖర్, దండు శీన, శ్రీనివాసులు, పావురాల శేఖర్, గురుమూర్తి, రామకృష్ణ, రవికుమార్, మనోహర్, బ్లడ్ బ్యాంక్ పవన్, ధ్రువ, నాగేంద్ర, సుబ్బు రాయల్, గంట సతీష్, సందీప్, భాను తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళితే కఠిన చర్యలు తప్పవు

**ఉరవకొండ ఎస్సై రాఘవేంద్రప్ప**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నిబంధనల ఉల్లంఘన చట్టరీత్యా నేరమని, కౌంటింగ్ రోజున, ఆ తర్వాత రోజుల్లో కూడా ఎలాంటి గొడవలకు పోకూడదని ఉరవకొండ ఎస్సై రాఘవేంద్రప్ప గ్రామస్తులకు సూచించారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన చిన్న ముష్టూర్, పెద్ద ముష్టూర్ గ్రామాల్లో ఎస్సై రాఘవేంద్రప్ప ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రధాన పార్టీల వారు కౌంటింగ్ రోజున, ఆ తరువాత రోజుల్లో కూడా ఎలాంటి గొడవలకు పోకూడదని హెచ్చరించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తుల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాలని చెప్పారు.



# పెన్నహోబిలం క్షేత్రానికి..
# బ్రహ్మోత్సవ శోభ





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పెన్నహోబిలం క్షేత్రం ముస్తాబవుతోంది. ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిలం క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి ఎంతో ప్రాచుర్యం ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి వేలాదిగా భక్తులు తమ ఇలవేల్పు నరసింహస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించి, ముడుపులు సమర్పించేందుకు ప్రతి ఏటా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావడం ఇక్కడి ఆనవా యితీగా వస్తోంది. నాలుగు గోపురాలు కలిగిన క్షేత్రంలో వెలసిన పెన్నోబులేసుడు లక్ష్మీ వల్లభుడుగా ఇక్కడ కొలువుదీరాడు. నిత్య పూజలతో స్వామి వారు విరాజిల్లుతున్నాడు. బ్రహ్మోత్సవాలు మొదలు స్వామివారి నెల పూజలు ముగిసే వరకు వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఆలయ పరిసరాలు కిక్కిరిసేలా జనం, సుగంధ పరిమళం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాల ప్రత్యేకం. స్వామివారి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి సోమవారం 20 నుంచి 2024 మే 31 బహుళ అష్టమి శుక్రవారం వరకు శ్రీమద్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం కొనసాగుతున్నాయి.

**కమనీయం, స్వామివారి కల్యాణోత్సవం :** పెన్నహోబిలం బ్రహ్మోత్సవా లను పురస్కరించుకుని ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి కళ్యాణం కమనీయం, నయన మనోహరం, నేత్రానందంగా ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యుల వేద మంత్రోశ్చరణ ల నడుమ అశేష భక్త జన వాహిని మధ్య అత్యంత వైభవంగా జరిపించారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం, ప్యాపిలి గ్రామానికి చెందిన బొల్లినేని వంశీయుల చేతుల మీదుగా వివాహ క్రతువు నిర్వహించగా, ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు శ్రీవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు గరుడ వాహనంపై ఆలయ పురవీధుల వెంబడి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

**ముమ్మరంగా ఏర్పాట్లు :** పెన్నహోబిలం తిరునాళ్లు శోభిల్లి జనం మురిసేలా సదుపాయాల కల్పనకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే నలువైపులా ఉన్న ఆలయ గోపురాల శుభ్రత పూర్తి చేశారు. గోపురములతో పాటు చుట్టూ ఉన్న గోడలకు సున్నాలు వేయడం పూర్తి చేశారు. ఆలయము లోని ముఖ్య ప్రదేశాలకు రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పెన్నహోబిలం క్షేత్రం బ్రహ్మోత్సవ శోభ సంతరించుకునేలా ఆలయ గోపురాలు, ప్రాకారానికి విద్యుత్ దీపాలం కరణ చేస్తున్నారు. రథోత్సవం ముగిసే వరకు స్వామివారి వాహనోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. క్షేత్రం దిగువన చుట్టూ రథం తిరుగుటకు గతంలో నిర్మితమైన బీటీ రోడ్డు వెంబడి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత ఇంజనీర్ల సలహాలు, సూచనలతో పకడ్బందీ చర్యలు నిర్వహించనున్నారు.

**సకల సౌకర్యాలు కల్పించాలి :** ఉత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులు అవస్థలు పడకుండా సంతోషంగా సంబరాలు చూడాలంటే అవసరమైన వసతులు కల్పించాలి. ముఖ్యంగా మహిళలకు మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలి. ఈ బాధ్యతలు దేవదాయ శాఖ రథోత్సవం నాడు మొక్కుబడి ఏర్పాట్లు కాకుండా ఉత్సవాల్లో కీలకమైన స్వామివారి నెల పూజ కార్యక్రమం ముగిసే వరకు ప్రధాన కూడళ్లలో మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలి. భక్తుల వాహనాలు ఆలయ వీధుల్లోకి రాకుండా స్వాగత ద్వారం వెలుపల పార్కింగ్ కల్పించాలి. భక్తుల విశ్వాసమైన ముక్తి మునకకు దిగువన ఉన్న కోనేరులో నీరు నింపాలి. తిరువీధుల్లో పారిశుద్ధం చర్యలు, మినుకు, మినుకు మనే వీధి దీపాల స్థానంలో వెలుతురు పెంచే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

**భక్తజనం మెచ్చేలా సదుపాయాలు :** బ్రహ్మోత్సవాల్లో భక్తులు మెచ్చేలా అన్ని సదుపాయాలు కల్పిస్తాం. ఇప్పటికే ఆలయ గోపురాలకు సున్నాలు, క్షేత్రం లోని ముఖ్యమైన ప్రదేశాల్లో రంగులు వేసి అందంగా ముస్తాబు చేశాం. ఆలయ వీధుల్లో చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగించి, స్వామివారి రథం లాగేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. వాహనాల పార్కింగ్ స్వాగత ద్వారాల వెలుపల ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నాం. పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల సదుపాయాల కల్పన పై అవసరమైన ఏర్పాట్లు గురించి మాట్లాడుతున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు తాగునీటి వసతి కల్పిస్తాం అని ఆలయ కార్యనిర్వాణాధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు.

## ఎంత దోచుకున్నా... మేము కదలం..!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒక సెంటు కూడా స్థలం లేదు ప్రభుత్వ స్థలం ఇవ్వండి ఇల్లను కట్టుకొని నివసిస్తామని ఎంతోమంది నిరుపేదలు కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన ఇవ్వని అధికారులు లక్షలు విలువ చేసే భూమిని కొందరు దోచుకోవడం కళ్ళకు కనబడుతున్న కదలకుండా ఏమి తెలియని అమాయకుల వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోయే వారికి ఇష్టం వచ్చినట్లు దోచుకుంటూ లక్షల్లో సంపాదిస్తూ జేబులను నింపుకుంటున్నారు. ఇది కొంతకాలంగా నిత్యం గుంతకల్లు పరిధిలో జరుగుతున్న తంతు.

**సంబంధిత విఆర్ఓకి అంతా తెలిసిన మౌనం**

గుంతకల్ మండలంలోని కసాపురం గ్రామంలో సర్వేనెంబర్ 201 బిలో డి పట్టా కింద సుంకన్న అనే వ్యక్తికి గత కొన్ని సంవత్సరాలు కిందట ప్రభుత్వం కొంత భూమిని సాగుచేసుకోమని ఇచ్చింది. అయితే ఆ వ్యక్తి అందులో కొంత భూమిని మాత్రమే కొన్ని పంటలు వేస్తూ సాగు చేసుకుంటున్నాడు. మిగినటు వంటి చాలా భూమిలో ఉండేగుట్టను శుభ్రం చేస్తూ అందులో ఉండేటువంటి మట్టిని రాళ్లన అక్రమంగా తరలిస్తూ అందులో అక్రమంగా సంవత్సరం కిందట ప్లాట్లు వేశాడు. అప్పుడే ఈ విషయం అంత సంబంధిత విఆర్వో తెలిసిన మౌనంగా ఉన్నాడు. రెవెన్యూ అధికారులకు అంతా తెలిసిన ఏమి చేయలేరన్న ధీమాతో ఆ వ్యక్తి ఆ ప్లాట్లను ధైర్యంగా అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులకు ఎటువంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా కేవలం డాక్యుమెంట్ల ద్వారా లక్షల్లో డబ్బులు తీసుకుని కొనుగోలు చేస్తున్నాడు. వాటిని కొన్నవారు ఎటువంటి ధ్రువపత్రాలు లేకున్నా కేవలం గ్రామానికి చెందిన వ్యక్తి అనే నమ్మకంతో వాటిని కొనుగోలు చేస్తూ బుట్టలో పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో సాగు చేసుకోమంటే ఇలా అమ్ముకోవడం ఏంటని సంబంధిత గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


సూర్య
సాగు చేసుకోమంటే... అమ్ముకుంటున్నారు

ఈ అక్రమానికి సంబంధించి ఈ నెల 16న వచ్చిన కథనం

**సంబంధిత వ్యక్తిని పిలిపించి నోటీసులు జారీ చేస్తాం.**

ప్రభుత్వం ఇచ్చిన భూమిలో సాగు చేసుకోకుండా ఆ విధంగా ప్లాట్లు వేసి విక్రయిస్తున్న వ్యక్తిని పిలిపించి వారికి నోటీసులు అందజేస్తాం. ప్రభుత్వమిచ్చిన భూమిలో కేవలం సాగు చేసుకోవడానికి మాత్రమే అర్హత ఉంటుంది. అలా కాదని అమ్ముకోవడం చేస్తే ఎవరిని సహించేది లేదు. అటువంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

**శేషుఫణి,**
తహసిల్దారు గుంతకల్.



## ఆరు టన్నుల పిడిఎస్ రైస్ స్వాధీనం

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : పాల్తూరు గ్రామం నుండి చెలికెర టౌన్ వైపు వెళుతున్న రెండు టాటా గూడ్స్ వాహనాలలో మొత్తం ఆరు టన్నుల పిడిఎస్ రైసు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఆదివారం ఉదయం మురడి గ్రామ సమీపంలో ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి వారి సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా మురడి గ్రామం వైపు నుండి కళ్లెం గ్రామం వైపుగా వస్తున్న రెండు టాటా గూడ్స్ వాహనాలను ఆపి తనిఖీ చేయగా రెండు వాహనాలలో పిడిఎస్ రైస్ ఉంది. ఈ పిడిఎస్ రైస్‌ను చెలికేర టౌన్ లో అమ్మడానికి వెళ్తుండగా, రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని, ముగ్గురు వ్యక్తుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

## గొడవలు, అల్లర్లకు వెళ్లొద్దు..

### - పోలీస్ హెచ్చరిక



కుందుర్పి, మేజర్ న్యూస్ : అనంతపురం ఎస్పీ ఆదేశాల మేరకు కుందుర్పి ఎస్సై వెంకటస్వామి, కళ్యాణదుర్గం పట్టణ సీఐ మరియు కళ్యాణదుర్గం రూరల్ అఫ్రేడ్ సీఐ, బ్రహ్మసముద్రం ఎస్సై మరియు కళ్యాణదుర్గం సర్కిల్ సిబ్బందితో పాటు కుందుర్పి పోలీస్ స్టేషన్ పరిదిలో గల సమస్యాత్మక గ్రామాల్లో భాగంగా కేంచంపల్లి సస్పెక్ట్ లు, పాతకేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు చేసి, సదరు గ్రామంలో ప్రధాన రహదారులు, కాలనీలలో కవాతు నిర్వహించారు. అనంతరం సస్పెక్ట్ లను కౌన్సెలింగ్ ఇచ్చారు. అదేవిధంగా అక్కడి ప్రజలతో మీటింగ్ పెట్టి ఎటువంటి గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసు శాఖతో సహకరించాలని ప్రజలకు తెలియజేశారు.

## 28 నుంచి అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీ..

### - అనంత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా కెహెచ్.వీరారెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 28వ తేదీ నుంచి మే మూడవ తేదీ వరకు అనంత క్రీడా గ్రామం వేదికగా అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీని నిర్వహిస్తున్నట్లు ఏ డి సి ఏ జిల్లా కార్యదర్శి మధు ఆచారి తెలిపారు. ఈ టోర్నీలో అనంతపురం చిత్తూరు కడప కర్నూలు నెల్లూరు మొత్తం ఐదు జిల్లాల జట్లు రాబిన్ లీగ్ పద్ధతిలో పాల్గొంటాయన్నారు. ఆదివారం అనంతపురం జట్టు ప్రకటించారు. కెప్టెన్ గా కె హెచ్ వీరారెడ్డి, వైస్ కెప్టెన్ గా , కోచ్ లు గా నరేష్ అశోక్ లు వ్యవహరిస్తారని ఏ డి సి ఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.



# విజ్ఞానదాయకంగా విలువలబడి వేసవి శిబిరాలు

కుందుర్పి, మేజర్ న్యూస్ : సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర,సాంకేతికమండలి విజయవాడ వారి సహకారంతో కుందుర్తి మండలం లో నిర్వహిస్తున్న విలువల బడి వేసవిశిక్షణ శిబిరాలు నడుస్తున్నాయని సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు తెలిపారు. ఉదయం చదువులు, సాయంత్రం ఆటలు పాటలు కళలు కలగలిపి ఉత్సాహ పూరిత వాతావరణంలో ఎంతో విజ్ఞాన దాయకంగా సృజనాత్మకంగా విలువలబడి వేసవి శిబిరాలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ఈ వేసవి సెలవులలో విద్యార్థుల కు పరిపూర్ణ వ్యక్తిత్వవికాసం అందించడమే లక్ష్యంగా కుందుర్పి మండల వ్యాప్తంగా 18 గ్రామాలలో నడుస్తున్న వేసవి శిబిరాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఉదయం భాషా సామర్థ్యాలను నేర్పించడంతో పాటు సాయంత్రం ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం, అభినయం, వ్యాఖ్యానం వంటి అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని, వేసవి శిబిరాలలో



విద్యార్థులకు గుగ్గిళ్ళు, రాగిజావ, మజ్జిగ నిమ్మరసం, ఇలాంటి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, సామాజిక సేవలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే విలువలబడి విద్యార్థులు లక్ష విత్తన బంతులు తయారు చేశారని, విద్యార్థులు నేర్చుకుంటున్న విషయాలను చూసి తల్లిదండ్రులు ఎంతగానో సంతోషిస్తున్నా రన్నారు. వేసవి శిబిరాలలో శిక్షణ పొందేందుకు రోజురోజుకు విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, వేసవి శిబిరాలలో ఎంతో అంకితభావంతో విద్యార్థులకు మంచి విషయాలు నేర్పుతున్న విలువలబడి ఉపాధ్యాయులను లెనిన్ బాబు అభినందించారు.

### రోగి ప్రాణాలు కాపాడటంలో

# ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుల పాత్ర కీలకం

### - మెడికల్ కళాశాలలో ఘనంగా ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల , సర్వజన ఆసుపత్రి ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగము మరియు కిమ్స్ సవేరా ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమర్జెన్సీ మెడిసిన్ నిరంతర వైద్య విద్య సదస్సు కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి లక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ వేముల శ్రీనివాసులు, కో ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిమ్స్ సవేరా హాస్పిటల్ ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ పి కళ్యాణ్ రామ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎమర్జెన్సీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాయన నూరుల్లా ఖాన్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కిమ్స్ సవేరా ఆసుపత్రి మేనేజింగ్ పార్ట్నర్స్ ఎస్ వి కిషోర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డాక్టర్ అదీబ్ రాజా, డాక్టర్ రవి శంకర్ లు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరంతర వైద్య విద్యాసదస్సులో భాగంగా పునర్జీవం పజేయు అత్యవసర వైద్య చికిత్స విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్లు డాక్టర్ కళ్యాణ్ రామ్, డాక్టర్ నూరుల్ల ఖాన్, డాక్టర్ అమర్నాథ్,డాక్టర్ జీవన,డాక్టర్ ప్రియాంష్ ఓజా, డాక్టర్ ప్రకాష్ బాబు,డాక్టర్ షబ్బీర్ షకీల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఎం సందీప్, డాక్టర్ జోషువా కాలేబ్, డాక్టర్ ఉదయని, డాక్టర్ షాహిద్ మొహమ్మద్, తదితరులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా డాక్టర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ

ఎలాంటి అత్యవసర లేదా అత్యవసర వైద్య పరిస్థితి తర్వాత మనుగడను పెంచడానికి మరియు వైకల్యాన్ని తగ్గించడానికి ప్రపంచంలోని ప్రతిచోటా బాగా అభివృద్ధి చెందిన, బాగా సిద్ధమైన మరియు చక్కగా వ్యవస్థీకృత అత్యవసర వైద్య వ్యవస్థల అవసరం గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం అని తెలిపారు. అత్యవసర వైద్య చికిత్స కోసం వచ్చే రోగికి పునర్జన ప్రసాదించడంలో ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుల్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అనంత జిల్లాలో కిమ్స్ సవేరా ఆసుపత్రిలో మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ఎక్కడ ప్రజలకు వరమని తెలిపారు.

## నగరంలో వ్యక్తి దారుణ హత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరం లోని రెండవ రోడ్డు వద్ద శనివారం రాత్రి జయపాల్ నాయక్ అనే వ్యక్తి ని అత్యంత దారుణంగా హత్య చేసారు. శనివారం రాత్రి ద్వి చక్ర వాహనం లో వెళ్తున్న అతనిని ఆటో తో ఢీ కొట్టిన అనంతరం అతను కింద పడిపోయాడు. అనంతరం అతనిని బండ రాయి తో మోదడం తో అక్కడికక్కడే



మరణించాడు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బాధ్యతగా పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్ ఒక్కటే





ధర్మవరం మేజర్ న్యూస్ సమాజ హితం వారి సేవ కోసం బాధ్యతగా పనిచేస్తున్న సం స్థల్లో లయన్స్ క్లబ్ మొదటిదని వీటిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన స్వచ్ఛందసం స్థలు ముందుకు వస్తే ప్రతిపేదవానికి న్యాయం చేసిన వారవుతారని వన్డేన్ సీఐ సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నతపాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు గోసేరాధాక్రిష్ణ తన తల్లిగోసే రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి సీఐ సు బ్రహ్మణ్యం ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ వైద్యశిబిరానికి 90 మందిహాజరుకాగా ఇందులో 40 మందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్టు క్లబ్ ప్రతినిధులుతెలిపారు. ముందుగా లయన్ క్లబ్ కోశాదికారి వేణుగోపాలాచార్యులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ... సమాజంలో ఎందరో మహాపుబావులు సమాజ శ్రేయస్సుకోసం పనిచేస్తూ పేదలకు అండగా నిలుస్తుం టారన్నారు. లయన్స్ క్లబ్లోని పాలక వర్గం ప్రతినిధులంతా ఏకతాటిపైకి వచ్చి పేదలకు సాయం చేయడానికి మేమున్నామంటూ ముందుకు వచ్చి ఎంతోమంది. పేద వృద్ధులకు కంటిచూపు ప్రసాదించడం అభినందనీయమన్నారు. గోనే రాధాక్రిష్ణ, వేణుగోపాలాచార్యులు నిరంతరం తమకన్న దానిలో ప్రజల కోసం తాము సంపాదనలో కొంత మొత్తాన్ని కేటాయించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఇదేబాటలో మరికొన్ని సంఘాలు కానీ పట్టణ ప్రముఖులు కానీ ముం దుకు వచ్చి పేదల పక్షాన నిలిచి వారికి సాయం అందించడంలో ఉన్న మదురానుబూతులు మరెక్కడా ఉండవన్నారు. ధర్మవరంలో దాతలకు కొదవలేదని ఇలాంటి దాతృత్వాలు మరెన్నో కొనసాగిస్తూ ఆ పేద కుటుంబాల్లో అటు విద్యపరం గా కానీ ఇటు వైద్య పరంగా కానీ తమసేవలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పల్లెంవేణుగోపాల్, చెన్నంశెట్టిజగదీశ్, గూడూరురాజగోపాల్, గోసేరాదాక్రిష్ణ, ముక్తాపురంక్రిష్ణ, ప్రభుత్వ హై స్కూల్ పీడీలు రమేశ్, నాగేంద్ర పాల్గొన్నారు.

# చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలి

**- చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్. కే. మహేంద్ర**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధను కనపరచాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్. కే. మహేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్‌లో గల స్పందన ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం ను, స్పందన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్.బషీర్, డాక్టర్. సోనియాలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ మహేంద్ర మాట్లాడుతూ పిల్లల్లో జ్వరము విష జ్వరాలు, ద గ్గు,ఊపిరితిత్తుల సమస్యలు ,కడుపునొప్పి, మలేరియా, టైఫాయిడ్, న్యు మోనియా, పచ్చకామర్లు బేదులు మెదడు వ్యాపు వ్యాధి మొదలగు జబ్బుల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి ఉండాలని తెలిపారు. వీటన్నిటికీ ప్రభుత్వ పథకాల ద్వారా ఉచితంగా అడ్మిషన్ చేసుకొని వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఎండాకాలం, వానాకాలం, చలికాలం పట్ల పిల్లలకు వైద్యుల సలహాలు మేరకు ఆహారంతో పాటు తగిన భద్రత కూడా ఉండాలని తెలిపారు. పిల్లలకు అత్యవసరమైనప్పుడు ఐసీయూ, ఫోటో తెరపి, హైఫ్లో ఆక్సిజన్ మిషన్స్, వెంటిలేటర్లు అవసరమైనప్పుడు తప్పక ఉపయో గించుకోవాలని తెలిపా రు. పిల్లల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం



డాక్టర్ బషీర్ మాట్లాడుతూ పేద ప్రజల కొరకు స్పందన ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ శిబిరంలో 63 మంది చిన్న పిల్లలు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవడం వారి ఆరోగ్యానికి శ్రీకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ బాబా, దిల్దార్, నర్సులు పాల్గొన్నారు.

# పది పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థికి పారితోషికం

**-గోసే రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం అందజేత**



**ధర్మవరం మేజర్ న్యూస్** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు గోసే రాధాకృష్ణ నగదు బహుమతిని అందజేశారు. పట్టణంలోని బి ఎస్ ఆర్ బాలుర హైస్కూల్ నందు మధు తనయుడు పి నవదీప్ 10వ తరగతి పరీక్షల్లో 549 మార్కులు సాధించి ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో గోసే రాధాకృష్ణ తన తల్లి గోశే రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం విద్యార్థి నవదీప్ కు స్థానిక సీఐ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా గోసే రాధాకృష్ణ మాట్లాడుతూ తన తల్లి తనకు నేర్పిన నడవడికలు ఆమె అందించిన ప్రోత్సాహం వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. తన తల్లి మరణం తనను ఎంతో బాధించిందన్నారు. తన తల్లి పేరిట పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలని ఆలోచన తట్టిందన్నారు. అందుకు అనుగుణంగా ఎందరో పేదలకు కంటిచూపు ప్రసాదించే మహత్ కార్యక్రమంలో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని తలపెట్టాలని ఉద్దేశంతో పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థినిని మరింత ప్రోత్సహించాలని అది మతం వల్ల ఆర్థిక సహాయం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సహాయాన్ని పట్టణ సీఐ చేతుల మీదుగా అందించడం తనకెంతో ఆనందాన్నిస్తోందన్నారు. ప్రతి ఏటా తన తల్లి జ్ఞాపకార్థం మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి తమ వంతు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాలల పీడీలు రమేష్ బాబు నాగేంద్ర , లయన్స్ క్లబ్ కోశాధికారి వేణుగోపాల్ ఆచార్యులు పాల్గొన్నారు.

# రైతుల రుణాలు మాఫీ చేయాలి

**- ఏపీ రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ రమణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న రైతుల యొక్క రుణాలను వెంటనే మాఫీ చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జే. వి. రమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రేపు అనగా సోమవారం శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రతి రైతుకు పూర్తిగా రుణమాఫీలు చేయాలని, అన్ని రకాల విత్తనాలను ఎరువులను 90 శాతము సబ్సిడీతో రైతులుకు అందించాలని, జిల్లాలో కరువు సహాయ చర్యలు వెంటనే చేపట్టాలని తెలిపారు. పశువులకు పశుగ్రాసం ఏర్పాటు చేయాలని, బ్యాంకులలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని, బ్యాంకులలో వడ్డీలు మాత్రమే జమ చేయించుకొని, రైతు రుణాలను రీ షెడ్యూల్ చేసేలా చర్యలు వెంటనే కైకొనాలని డిమాండ్ చేశారు. భూ రీ సర్వేలను రద్దు చేసి, రైతుల పాసుబుక్కులలో ఉన్న కొలతలు ప్రకారం వారికి 1బి అడంగల్ ప్రకారం బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని తెలిపారు. రైతుల సమస్యలను తదితర డిమాండ్లతో కూడిన జిల్లాలోని రైతులను కలుపుకొని, ప్రతి మండలంలోని తహసిల్దార్ వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని రైతులు ఆయా మండలాల్లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉచిత వైద్య శిబిరమునకు విశేష స్పందన

**- డాక్టర్ అరిగెల గణేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులో గల అరిగెల పోతన హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం పట్ల, ఆ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అరిగల గణేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవిష్ హాస్పిటల్-హైదరాబాద్ వారి డాక్టర్. రాధా స్పెషల్ వైద్య నిపుణులు సర్జన్ వారిచే రోగులకు వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. వైద్యులు రాధాచే కాళ్లల్లో సి రల వాపు వ్యాధి (వెరికోస్ వెయిన్స్), కీళ్ల నొప్పికి దీర్ఘకాలిక ఉపశమనం (జిఏఈ), మోకాలి నొప్పులకు వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. తదుపరి రోగులకు వెరికోస్ వెయిన్స్ వ్యాధి గురించి, లెగ్ అల్సర్ గూర్చి తెలియజేశారు. ఈ శిబిరానికి 150 మంది రోగులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పీఆర్ఓ శ్రీనివాస్, అరిగెల పోతన్న హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి సచ్చిదానంద జన్మదిన వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్త పేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి 82వ జన్మదిన వేడుకలు ఆలయ కమిటీ, ఎస్డిహెచ్ఎస్ వాలంటీర్స్ ఆధ్వ ర్యంలో అత్యంత వైబ వంగా జరుపుకున్నారు. తులత వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత, గణపతి సచ్చిదానంద స్వామి చిత్రపటానికి పూలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తనలో భాగంగా పట్టణంలోని పలు వీధులలో ప్రత్యేకమైన పల్లకిలో స్వామి యొక్క చిత్రపటాన్ని ఊరేగించారు. తదుపరి అనగాష్టమి వ్రతమును అర్చకులు సుదర్శన ఆచార్యులు, అనిల్ కుమార్ ఆచార్యుల నడుమ నిర్వహించారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 82 మంది పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. తదుపరి సాయంత్రం చిత్రపటం ముందు కేకును ఉంచి, కేకును కట్ చేసి, తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెతిగల కుల్ల యప్ప, దత్త శివ, శంకర సంజీవులు, గుద్దటి నాగార్జున, సాగ సురేష్, బిల్లే నాగప్ప, ఎస్ డి హెచ్ ఎస్ వాలంటీర్స్ లీడర్ ఊకానంద, సుఖానంద దోరణాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంను సద్వినియోగం చేసుకోండి

### - గ్రంథాలయ అధికారి బొజ్జేనాయక్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో నిర్వ హించే వేసవి శిక్షణ శిబిరాలకు హాజరై విద్యార్థులు తమ వేసవి సెలవులను సద్వినియోగం చేసు కోవాలని ఆదివారం ముదిగుబ్బ గ్రంథాల యాధికారి బొజ్జేనా యక్ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో మే నెల 15 నుండి జూన్ నెల 8వ తారీఖు వరకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం నిర్వ హిస్తున్నట్లు పేర్కొ న్నారు. విద్యార్థులకు విజ్ఞానాన్ని, వినోదాన్ని, ఉద్యోగాస్తులకు అవస రమైన సమాచారాన్ని, పోటీ పరీక్షలకు అవస రమైన పుస్తకాలను అందుబాటులో ఉంచ డం జరిగిందన్నారు. శిక్షణా శిబిరంలో విద్యార్థులకు ఆంగ్లం, హిందీ భాషలపై పట్టు లభించేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. మానసిక ఉల్లా సానికి విద్యార్థులకు ఆట పోటీలు నిర్వ హించి బహుమతులు సైతం ఇస్తామన్నారు. విద్యార్థులు తమ అమూల్యమైన వేసవి సెలవులను వృర్థం చేసుకోకుండా నిత్యం గ్రంథాలయాలను సందర్శించి, పుస్తక పఠ నాన్ని తమ దినచర్య లో భాగంగా చేసుకో వాలని గ్రంథాలయా ధికారి కోరారు.

## గ్రామాల్లో విస్తృతంగా కార్డెన్ సెర్చ్

### - 30 వాహనాల సీజ్



నల్లమాడ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న ఘర్షణలు కారణంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ చేపడు తున్నట్లు నల్లమాడ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సై రమేష్ బాబు తెలిపారు. కార్బన్ సెర్చ్ లో భాగంగా ఆదివారం సీఐ ఆధ్వర్యంలో నల్లమడ ఎస్సై రమేష్ బాబు, ఓడిసి ఎస్ఐ వంశీకృష్ణ, అమడగూ రు ఎస్సై మక్బూల్ బాషా, ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుళ్ళు, పోలీసులు మండలం లోని వంకరకుంట, రెడ్డిపల్లి గ్రామాలలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇళ్లను సోదాల నిర్వహించి ఏవైనా పేలుడు పదార్థాలు టపాసులు ఉన్నాయా అని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అని రెండు గ్రామాల లో ఆర్ సి, నెంబర్ ప్లేట్ లేని 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా వాహనాలు కొంటె వాటిని తన పేరును మార్చుకోవాలని వాహనదారులకు సూచించడం పాటు ఇదే పద్ధతి కొనసాగిస్తే కఠిన చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు.

## మూడవ రోడ్డు షిరిడి సాయిబాబా ఆలయంలో సంకష్టహర చతుర్థి వ్రతం



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో వైశాఖమాసం బహుళ చవితిని పురస్కరించుకొని ఆదివారం సంకష్ట హర చతుర్థి వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రాహ్మణోత్తములు వేద మంత్రాలు చదువుతూ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాగణపతి కి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ గావించారు.

# హ్యాట్సాఫ్ పోలీస్..

### రాయదుర్గం సీఐ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన బ్యామ్ షేప్ డివిజన్ కో ఆర్డినేటర్ ప్రసాద్

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాదలూరు గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడి ప్రాణాలు కాపాడిన సీఐ శ్రీనివాస్. పూర్తి వివరాలు ఇలా... కాదలూరు గ్రామానికి చెందిన యువకుడు పురుగుల మందు (హైజాక్) తాగి, పురుగుల మందు తాగిన విషయం కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఎక్కడ పురుగుల మందు తాగినావు, నువ్వు ఎక్కడ ఉన్నవో చెప్పమని కుటుంబ సభ్యులు అడగగా వారికి ఎక్కడున్నది చెప్పలేదు. ఈ విషయాన్నీ బ్యామ్ షేప్ ఉద్యోగి ప్రసాద్ సీఐ శ్రీనివాస్ సహాయం కోరగా వెంటనే స్పందించిన సీఐ యువకుడు ఎక్కడున్నాడో అడిగి తెలుసుకొని, యువకుడు చెప్పినట్టుగా



అది కర్ణాటక రాష్టం చిత్రదుర్గ జిల్లా తళుకు గ్రామంలో పవర్ స్టేషన్ ప్రాంతంలో ఉండడం గుర్తించి, వెంటనే ఇద్దరు సిబ్బందిని స్పాట్ కు వెళ్లేందుకు వాహనం సిద్ధం చేసి అతి తక్కువ సమయంలో స్పాట్ కు చేరుకున్న పోలీస్ సిబ్బంది, మరియు ప్రసాద్, యువకుడు తాగిన పురుగుల మందును కక్కించేందుకు ముందుగానే రెండు వాటర్ బాటిల్స్, ఉప్పు, తమతో పాటు తీసుకువెళ్లిన ఉప్పు నీరు తాగించి పురుగుల మందును బయటికి కక్కించి, వెంటనే ప్రభుత్వ అస్పత్రికి తరలించడం జరిగింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడి ప్రాణాలు కాపాడినందుకు ప్రసాద్, కాదలూరు కుటుంబసభ్యులు మరియు గ్రామ ప్రజలందరు సీఐ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వెంటనే స్పాట్ కు వెళ్లిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# గాలి, వానలకు విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు

### - మూడురోజులుగా విద్యుత్ వెలుగులకు నోచుకొని కెంచంపల్లి

కుందుర్పి, మేజర్ న్యూస్ : శుక్రవారం రాత్రి వీచిన గాలి వానలకు మండలంలో అనేక ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. కొన్ని లోతట్టు ప్రాంతాల్లో విద్యుత్ తీగలతో పాటు కంబాలు కుప్పకూలాయి. మరికొన్ని చోట్ల విద్యుత్ వైర్లపై చెట్లుకొమ్ములు విరిగిపడి తీవ్ర నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని కేంచంపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంవల్ల మూడు రోజుల నుండి విద్యుత్ సరఫరా కాకపోవడంతో గ్రామం అందంకారగా తయారైంది. తాగునీటికీ గ్రామప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దగ్గర్లో కర్ణాటక ప్రాంతంనుండి తాగునీరు క్యాన్లద్వారా తెచ్చుకుంటున్నారు. ఎర్రగుంట గ్రామంలో పలువు రైతులు వేసిన టమోటో పంట వర్షం నీరు చేరాటం వల్ల పూర్తిగా కోతికి గురైంది. విద్యుత్ స్తంభాలు మార్చడంలోను, విద్యుత్ తీగల సరిజేయడంలోని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తన మనకలైతున్నారు. ఏది ఏమైనప్పటికీ వర్షం రాకతో వ్యవసాయ పనులు చేసుకోవడానికి రైతుల సిద్ధమవుతున్నారు.





## పారిశుద్ధ్యం వైపు ప్రతి చిన్న అడుగు

# దేశం కోసం పెద్ద మార్పును తీసుకువస్తుంది

### ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో స్వచ్ఛభారత్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్యం వైపు ప్రతి చిన్న అడుగు దేశం కోసం పెద్ద మార్పును తీసుకువస్తుంది... మన పరిసరాలను శుభ్రం చేసి భారతదేశాన్ని కొత్తగా మార్చుకుందాం అనే నినాదాలతో ఆదివారం ఉదయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఈ ఎన్ టి వార్డు ముందు ఉన్న ప్రదేశంలో ఆస్పత్రి సిబ్బంది అందరూ కలిసికట్టుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది రెండు వందల మంది పైగా పాల్గొని వ్యర్థాలను అన్నిటిని తొలగించి ఆ





ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ఇలాంటి స్వచ్ఛభారత్ కార్యక్రమాలు మును ముందు కూడా ఎన్నో నిర్వహించి ఆసుపత్రిని శుభ్రపరచడంతో పాటు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుతూ ఆసుపత్రి యాజమా న్యం అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్.వెంకటేశ్వరరావు గారు, ఆర్ఎంవోలు డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ, నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ శ్రీమతి రజిని, ఐ సి ఎన్ సిబ్బంది శ్రీమతి శోభా శ్రీమతి ప్రసన్న శ్రీమతి నీలిమ శ్రీమతి రేష్మ, శానిటరీ మేనేజర్ నూర్ సెక్యూరిటీ మేనేజర్ రసూల్, రాజశేఖర్ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సిబ్బంది మొత్తం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

### కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌కు

# యూఏఈలో ఘన స్వాగతం పలికిన కదిరి వాసులు

## - మక్బూల్‌ను సన్మానించి, విందు భోజనం ఏర్పాటు

## - కదిరి వాసులను చిరకాలం గుర్తుపెట్టుకుంటాను.. బి.ఎస్. మక్బూల్

కదిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికలు ముగియగా.. రెండు నెలల పాటు ప్రచార కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్ పాల్గొన్నారు. ఎన్నికల ముగిసిన అనంతరం విదేశీ పర్యటనలో బి.ఎస్. మక్బూల్ ఉన్నారు. అందులో భాగంగానే మక్బూల్ యూఏఈలో పర్యటించారు. యూఏఈలో కదిరి పట్టణానికి చెందిన పలువురు ఉపాధి కోసం అక్కడ పనిచేస్తున్న వారు ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగానే కదిరి పట్టణంలోని వలిసాబ్ రోడ్డుకు చెందిన ఎ.ఎస్. మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో బి.ఎస్. మక్బూల్‌ను ఘనంగా సన్మానించారు. ఆపై ఆయనకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా కదిరి పట్టణానికి చెందిన వారు యూఏఈ నుండి వచ్చి ఓటు వేసి తిరిగి వెళ్లారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే అభ్యర్థి ధన్య వాదాలు తెలియజేశారు. ఓటు వేయాలన్న ఆకాంక్షతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొన్న వచ్చారని, కదిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న ఏకైక లక్ష్యంతోనే వారంతా వచ్చారన్నారు. కదిరి వాసులకు మమకారం ఎక్కువ అని..ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఓటు వేయడానికి వచ్చారన్నారు. ప్రపంచంలో ఎక్కడ కదిరి వాసులున్నా.. కదిరి అని పేరు వినగానే ఎక్కడా లేని అప్యాయతలు గుర్తుకు వస్తాయని, తాను ఇక్కడికి వచ్చానని తెలుసుకొన్న కదిరి పట్టణ వాసులు చాలా



ప్రేమాభిమానాలు చూపారని, వారిని చిరకాలం గుర్తు పెట్టుకొంటానని ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి వాసులు ఎ.ఎస్. మహబూబ్‌బాషాతో పాటు రొద్దం సమీవుల్లా, రొద్దం ఇంతియాజ్, షేక్ దాదాపీర్, కొత్తపల్లి ఇలియాజ్, ధర్మవరం షామీర్ పెద్ద ఎత్తున కదిరి వాసులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యలు తీరేలా సిబ్బందిని నియమించాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : విద్యుత్ లో ఓల్టేజీ సమస్య, అప్రకటిత విద్యుత్ కోతలు, నిరంతర అంతరా యాలతో నిత్యం సతమతమ వుతున్న మండల విద్యుత్ వినియోగదారుల ఇబ్బందులు తొలగిం చడానికి అవసరమైన విద్యుత్ సిబ్బందిని సత్వరమే ఏర్పాటు చేయా లంటూ ఆది వారం స్థానిక సబ్ స్టేషన్ లో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సోమల్ ప్రకాష్ విద్యుత్ ఏడి బాలసు బ్రమణ్యం కు వినతి పత్రం అందజేశారు. మండలంలో అత్యధిక జనాభా వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్నారని, ఖరీఫ్, రబీ సీజన్లో విద్యుత్ మోటార్లు ఆధారంగా సాగునీరు అందజేస్తూ పంటలు సాగు చేసు కుంటూ జూనోపాధి పొందుతున్నారన్నారు. వందలాది మంది చేతి వృత్తుల ద్వారా ఉపాధి పొందుతు న్నారన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా కాకపోవడంతో ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ వినియోగదారులకు సక్రమంగా విద్యుత్ సరఫరా అందించ డానికి అవసరమైన సిబ్బంది లేకపోవ డంతో వినియో గదారు లు ఇబ్బందులు వర్ణనా తీతం. మండలంలో వ్యవసాయ గృహ అవసరాలు తీర్చడానికి ముదిగుబ్బ, మల్లేపల్లి, మలక వేమల క్రాస్, ఉప్పలపాడు, దొరిగల్లు గ్రామాలలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది.

విద్యుత్ సరఫరా పర్య వేక్షించడానికి మండల కేంద్రంలో ఏఈ కార్యాలయం సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యాలయం ఏర్పాటు చేసిన నేటికీ శాశ్వత ఏఈని నియమించలేదన్నారు. పట్టణము, గ్రామాలలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించడానికి అవసరమైన లైన్ ఇన్స్పెక్టర్, ఇరువురు లైన్మెన్ల పోస్టు గత కొంతకాలంగా ఖాళీగా ఉన్నాయన్నారు. తద్వారా వినియోగ దారులు పడుతున్న ఇబ్బందులను తొలగిం చాల్సిన అధికారులు లేకపోవడంతో సమస్యలు తీరడం



లేదన్నారు. ఖాళీగా ఉన్న ఏఈ పోస్టును, లైన్ ఇన్స్పెక్టర్ పోస్టు ను, ఇరువురు లైన్‌మాన్ లను సత్వరమే నియమించి నాణ్య మైన విద్యుత్ వినియోదారులకు అందేలా చర్యలు చేపట్టాలని వారు వినతి పత్రంలో కోరారు. మండల కేంద్రంలో తరచూ ఏర్పడే విద్యుత్ అంత రాయాలను తొలగించేలా చర్యలు చేపట్టా లని, నాణ్యత లోపించిన పాత విద్యుత్ తీగలను తొల గించి కొత్త విద్యుత్ తీగలను ఏర్పాటు చేయాలన్నారు. అవస రమైన చోట అదనపు సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఏడీ తో పేర్కొన్నారు.

# గిటార్ ప్లేయర్ గోరంట్ల మాధవ్ జాగ్రత్త

## - చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు ఉందా? - ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్

తాడిమర్రి మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడుని నారా లోకేష్ ని విమర్శించే స్థాయి నీకుందా అంటూ గోనుగుంట్ల భూషణ్ గోరంట్ల మాధవ్ పై మండి పడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ గోరంట్ల మాధవ్ కు మతిభ్రమించిందని చంద్రబాబు నాయుడు కాలిగోటికి కూడా సరిపోని మాధవ్ విమర్శించడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో రానున్నది చంద్రబాబు రాజ్యమని నాలు గు తర్వాత నీ మొఖం ఎక్కడ పెట్టుకుంటా ఉన్నారు. నీకు టికెట్టు ఈకుండా చీకొట్టిన పార్టీకి సిగ్గులేకుండా 150 వస్తాయని ఎలా అంటున్నావ్ అని అన్నారు. జగన్ నీకు ఎంపీగా టికెట్ ఇచ్చి గెలిపిస్తే ఐదేళ్లలో నీ



వీడియో కాల్ తో దేశ రాష్ట్ర ప్రజలకు దర్శనాలు ఇచ్చిన చిల్లర వెధవ నువ్వు నీ వల్ల దేశంలోనే ఎంపీ అనే పదవికి మచ్చ తెచ్చిన వాడివి నీవు నీకు జనాలు ఓట్లు వేయరని తెలిసి నిన్ను పక్కన పెట్టిన నీకు బుద్ధి రాలేదని అన్నారు.

గోరంట్ల మాధవ్ అంటే వీడియో మాధవ్ అంటున్నారు ప్రజానాయకుడు చంద్ర బాబుని విమర్శించటం హాస్యాస్ప దంగా ఉందన్నారు. ఇప్పటికైనా నీ వికృతి చేష్టలు మానుకోకపోతే నీకు గట్టి గుణపాఠం చెప్తారన్నారు. మైకు లు చూసి మదమెక్కిమాట్లాడుతున్నావ్ మాటలు జాగ్రత్తగా మాట్లాడడం నేర్చుకో అని హెచ్చరించారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.


# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు..

## - యస్.ఐ లింగన్న

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓరువాయి గ్రామంలో ఆదివారం యస్ ఐ కే.యం లింగన్న పోలీస్ సిబ్బంది తో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామాల్లోని పలువురు అనుమా నితులు నివాసంలో తనీఖిలు నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ ఉన్నత అధికా రులు అదేశాలు మేర కు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో నేపధ్యంలో అతి దగ్గరలో కౌంటింగ్ ప్రక్రియ దగ్గర పడుతున్న నేపథ్యంలో వివిధ రాజకీయ నాయకులు మధ్యలో కక్షలు, గొడవలు ఉండ కూడదని, ఫలితాలు అనంతరం ఊరేగిం పులు, సభలు, సమా వేశాలు నిర్వహించకూ డదన్నారు. బెల్టు షాపులు నిర్వహణ, బాటిళ్లలో పెట్రోలు విక్రయం, బెట్టింగ్ కు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని, 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో గుంపులు గుంపులు గా జనం గుమి కూడదని నిబం ధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.



# సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో పోలీసుల కవాతు..

**జిల్లాలో కేంద్ర సాయుధ బలగాలచే 14 చోట్ల ఫ్లాగ్ మార్చ్‌లు**

**- జిల్లాలో చురుకుగా ఉన్న 185 మంది రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ కు కౌన్సెలింగ్**

**- జిల్లాలో 6 ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు - జిల్లా ఎస్పీ గౌతమిశాలి**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో పోలీసులు సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలో వివిధ చర్యలు చేపట్టారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధుల్లో కేంద్ర సాయుధ బలగాలచే 14 చోట్ల ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించారు. జిల్లాలో ఉన్న 185 మంది రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ కు కౌన్సెలింగ్ నిర్వహించారు. క్రిటికల్ గ్రామాలు, కాలనీలలో 6 చోట్ల కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. 08 చోట్ల గ్రామసభలు నిర్వహించారు. సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల మరియు కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో మరియు పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అల్లర్లు, గొడవల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని... లేదంటే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని ఆయా పోలీసులు సూచించారు.



